నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
గురువారం | 07 డిసెంబర్ 2023 | పేజీలు 8

### శ్రీశైల మల్లన్న సేవలో
## జగద్గురు పీఠాధిపతి



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:**
శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను వీరశైవ పంచాచార్య మహాపీఠాలలో ఒకటైన శ్రీమత్ గిరిరాజ సుర్యసింహాసనాధీశ్వర శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామివారు బుధవారం సేవించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న పీఠాధిపతి వారికి సంప్రదాయాన్ని అనుసరించి రాజగోపురం వద్ద కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, అర్చకులు, వేదపండితలు ఆహ్వానం మిగతా 2లో



కడ్లేమాగి వద్ద నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఇదే

### కుంగిన హొళగుంద
## ఎస్ఎస్ ట్యాంక్ గట్టు

- నాణ్యతగా నిర్మించక పోవడంతో ట్యాంక్ గట్టు కుంగిందంటున్న ప్రజలు
- పర్యవేక్షించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :**
హొళగుంద మండలంలో 11 గ్రామాలకు తాగునీటి అందించడానికి కడ్లేమాగి రస్తాలో నిర్మించిన సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ గట్టు కుంగింది. 2015వ సంత్సరంలో ఆప్పటి ప్రభుత్వ హయాం లో మిగతా 2లో

### తుఫాన్ ప్రభావంతో
## తడిచిన వరి ధాన్యం



నీటిలో మునిగిన వరిపంటను కాపాడే ప్రయత్నం చేస్తున్న రైతు

- వందల ఎకరాలలో నేలకొరిగిన వరి పంట
- క్షేత్రస్థాయిలో అంచనా వేయని సిబ్బంది
- రైతాంగాన్ని పట్టించుకోని వ్యవసాయశాఖ

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**
మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కకావికలమైన రైతాంగాన్ని పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఆయా గ్రామాలలోకి రావడం కూడా గగనంగా మారింది. రైతులే స్వయంగా వ్యవసాయ సిబ్బందికి ఫోన్‌చేసి నష్ట పరిహారాన్ని అంచనా వేయాలని కోరుతున్నప్పటికీ వ్యవసాయ శాఖ సిబ్బందిలో చలనం లేదు. వివరాల్లోకి వెళితే ...



నేలవారిన వరి పంట

తుఫాన్ ప్రభావంతో కల్లాల్లో వున్న వరి ధాన్యం తడిచి పోయింది. ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని చెబుతున్నప్పటికీ ఒక క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి అధికారులు ముందుకు రావడం లేదు. దీంతో రైతాంగం మిగతా 2లో

### పందికోన రిజర్వాయర్
### పెండింగ్ పనులను
## పూర్తి చేయాలి

- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రంజిత్ కర్ణి

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్:**
పందికోన రిజర్వాయర్ పెండింగ్ పనులను పూర్తి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నీలకంఠ, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రంజిత్ కర్ణి డిమాండ్ చేశారు. బుధవారంయ నియోజకవర్గ పరిధిలోని పందికోన రిజర్వాయర్‌ను బిజెపి నాయకులు రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పందికోన రిజర్వాయర్ నుండి 61, 400 సాగునీటిని అందించాలని, ఇప్పటికే సుమారు 18 సంవత్సరాలైనప్పటికీ కేవలం 1.126 టీఎంసీల సామార్థ్యం కలిగిన పందికోన రిజర్వాయర్ పనులు ఇంకా పూర్తి కాలేదన్నారు. 2019లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టు గురించి పట్టించుకోవడం లేదని,ఈ ప్రాజెక్టు కింద కుడి, ఎడమ కాల్వల ద్వారా 61,400 ఎకరాలకు సాగునీరు అందించాల్సి



రిజర్వాయర్ వద్ద మాట్లాడుతున్న బిజెపి జిల్లా నాయకులు

ఉండగా, కేవలం 10వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే ప్రాజెక్టు పనులు చేస్తామని చెప్పి జగన్ సర్కార్ 365 జి.ఓ ప్రకారం పందికోన రిజర్వాయర్ పనులను పూర్తిగా నిలిపేశారు. వెంటనే జి.ఓ నెం. 365ను రద్దు చేసి పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీ మిగతా 2లో

### ఓటు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాకే
## నమోదు చేయాలి

- బిఎల్‌ఓలను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :**
ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఎన్నికల సంఘం సూచించిన ధ్రువపత్రాలు సమర్పించిన తరువాతే ఓటర్ల జాబితా లో నమోదు చేయాలని సంబంధిత పత్రాలను దస్రం చేసి ఉంచాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ బూతు స్థాయి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆళ్లగడ్డ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఓట్లకు సంబంధించి ఆర్డీఓ శ్రీనివాసులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటరు జాబితాకు సంబంధించి పలు ఆదేశాలు ఇచ్చారు. ఓటర్ల జాబితాలో కొత్తగా నమోదుకు ఫారం 6, తొలగింపుకు ఫారం 7, మార్పులు చేర్పులకు ఫారం 8 దరఖాస్తు లను ఓటర్లనుంచి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటుకు సంబంధించి అన్ని ధృవపత్రాలు సమర్పించాకే వాటిని అన్నింటిని ఫైల్ చేసి ఓటర్ల జాబితాలో ఓటు నమోదు చేయాలన్నారు. మరణించిన ఓటర్లకు ఎలాంటి ధ్రువపత్రాలు లేని పక్షంలో పంచనామా తీసుకొని ఓటర్ల జాబితాలో నుండి వారి పేరును తొలగించాలన్నారు. ఆన్లైన్లో స్వీకరించిన దరఖాస్తులను, లిఖిత పూర్వకంగా అందిన దరఖాస్తులను ఎన్నికల మిగతా 2లో



ఓటర్ల వద్ద నుండి వివరాలుి సేకరిస్తున్న జిల్లా కలెక్టర్

సూర్య

గురువారం | 07 డిసెంబర్ 2023

### తుఫాన్ ప్రభావంతో

# తడిచిన వరి ధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

ధాన్యాన్ని కల్లాల్లో తిరిగి ఆరబెట్టుకోవడానికి అవస్థలు పడుతున్నారు. అంతేగాక పెద్ద దేవలాపురం, నారాయణాపురం, చిన్న దేవలాపురం, సంత జూటూరు గ్రామాలలో వరిపంట తుఫాన్ ప్రభావంతో నేలకొరిగింది. పంట చేతికి వస్తున్న సమయంలో పంట నేలకొరగడంతో ఎకరాకు 5 నుంచి 10 బస్తాల దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతాంగం ఆందోళన చెందుతున్నారు. దీంతో వ్యవసాయ శాఖ సిబ్బంది వచ్చి పంట నష్ట పరిహారం అంచనా వేయాలని కోరుతున్నారు. కనీసం మండల స్థాయిలో వున్న వ్యవసాయ శాఖ సిబ్బంది ఇంతవరకు ఏఒక్క రైతు పంట పొలాన్ని కూడా పరిశీలించక పోవడం గమనార్హం. అంతేగాకుండా గత నెలలో ఇదే విధంగా తుఫాన్ ప్రభావంతో వరి పంట దెబ్బతిన్నప్పటికీ వ్యవసాయ శాఖ స్థానిక సిబ్బంది పట్టించుకోక పోవడంతో పంట నష్ట పరిహారం ప్రభుత్వం అంచనా వేయలేదు. ప్రస్తుతం రైతులకు దెబ్బమీద దెబ్బలాగ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి ఇటు కల్లాల్లోని ధాన్యం అటు పొలాల్లోని వరిపంట పూర్తిగా దెబ్బ తినడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది ఇప్పటికే నిద్రమత్తు వీడి ప్రభుత్వానికి జరిగిన నష్టంపై ప్రతిపాదనలు పంపాలని రైతాంగం కోరుతున్నారు.

**మండల వ్యవసాయ అధికారి వివరణ :** ఈ విషయమై మండల వ్యవసాయ అధికారిణి మేజర్ న్యూస్ వివరణ కోరగా పొలాల్లో నీరు నిల్వలు లేకపోవడంతో పంట నష్టం జరుగనట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తాను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయం ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆమె తెలిపారు.

## శ్రీశైల మల్లన్న సేవలో జగద్గురు పీఠాధిపతి

(మొదటిపేజీ తరువాయి)

పలికారు. తరువాత పీఠాధిపతివారు శ్రీస్వామివారికి సంప్రదాయబద్ధంగా శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో పీఠాధిపతి వారికి దేవస్థానం తరుపున వస్త్ర సమర్పణ జరిపించారు. తదుపరి పీఠాధిపతివారు ఆశీర్వచనాలు అందజేశారు.

## పందికోన రిజర్వాయర్ పెండింగ్ పనులను పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)


ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

మల్లేష్ నాయుడు, పత్తికొండ అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, దండి మల్లికార్జున, పూన మల్లికార్జున, అరబోలు చంద్రశేఖర్, నరసప్ప, బ్రహ్మయ్య, గజ్జల లక్ష్మన్నస్వామి, సురేంద్ర, నరేష్, నాగ భాస్కర్, శంకరయ్య, శ్రీధర్‌గౌడు, నాగేష్, గోరంట్ల, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ఎండుమిర్చి ధరలు



**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు మార్కెట్‌యార్డులో కర్నూలులోని వ్యవసాయ మార్కెట్‌యార్డుకు రైతులు ఎండుమిర్చిని అధికంగా తీసుకవస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సీజన్‌లో 59,139.80హెక్టార్లలో రైతులు ఎండుమిర్చిని సాగు చేశారు. బుధవారం మార్కెట్‌యార్డుకు 593సంచుల ఎండు మిర్చిని రైతులు తెచ్చారు. ఎండుమిర్చి క్వింటం కనిష్ట ధర రూ.3,599లు పలుకగా, అత్యధికంగా రూ. 22,222లు పలికింది. ఎండు మిర్చి ధరలు అధికంగా పలకడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం

### - గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే


పథకాల గురించి లబ్దిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల కేంద్రంలో అర్హత ఉండి జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు రాని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన రాఘవేంద్రపురంలోని సచివాలయం -3 పరిధిలో వైఎస్సార్సిపి నేతలు ప్రదీప్‌రెడ్డి, భీమారెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచు తెల్లబండ్ల భీమయ్యలు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్సిపి నాయకులు బొంబాయి శివ ఆధ్వర్యంలో శాలువలు కప్పి పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం గడపగడపలో ఇంటి స్థలం రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రావడంతో త్వరలోనే సీఎంతో మాట్లాడి భూమిని కొనుగోలు చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మల్లమ్మ అనే వృద్ధురాలి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం కింద రూ.5వేల నగదును ప్రదీప్‌రెడ్డి అందించారు. గడప గడపకుమన ప్రభుత్వంలో మా దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.

## ప్రపంచానికి గొప్ప మేధావి డా.బి.ఆర్ అంబేద్కర్

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** ప్రపంచానికి , భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డా.బి ఆర్ అంబేద్కర్ అని బేతంచెర్ల ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, ఎస్సై శివశంకర్ నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాటబస్టాండ్ గల సి హెచ్ సి సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యార్థి దశలోనే సమాజం యొక్క మార్పు కోసం, సమ సమాజ నిర్మాణం కోసం ఎంతో కృషిచేసి రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని అన్నారు.అంతేకాకుండా ప్రస్తుతం భారతదేశంలోని రాజ్యాంగం పద్ధతులు ప్రపంచ దేశాలకు ఆదర్శమని అందుకే బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క ఆశయా సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, రంగాపురం సర్పంచ్ గుమ్మగాళ్ల రాజు, కౌన్సిలర్ కోట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

### ఓటు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాకే

## నమోదు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నిబంధన మేరకు పూర్తిస్థాయి సమాచారాన్ని ప్రోఫార్మాలో పూరించాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల పనితీరుపై బిఎల్ఓలకు, రాజకీయ పార్టీ నాయకులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను నేరుగా ఓటర్ల దగ్గరకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పడకండ్ల గ్రామంలో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే పై పరిశీలన నిర్వహించారు. బడి ఈడు పిల్లలు బయట ఎవరైనా ఉంటే బడులలో చేర్పించాలనీ కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆయన నాగిరెడ్డి పల్లె చెంచు కాలనీ సందర్శించారు. కొంతమంది గిరిజనులు తమకు కలెక్టర్ కు మొరపెట్టుకోగా ఆయన హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తో మాట్లాడి గృహాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.


ఈవీఎంలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు


ప్రజలతో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి, జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ కోటకొండ తిప్పన్న, జేసీఎస్ మండల కన్వీనర్ లోటరీ బాష అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు ఎంపీటీసీ పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ కన్వీనర్లు ప్రతాప్‌రెడ్డి, దస్తగిరి, మధు, రాఘవరెడ్డి, వైసీపీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అధునాతన పరికరాలతో వైద్యం

### - జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అధునాత పరికరాలతో రోగులకు వైద్యం అందిస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి అన్నారు. బుధవారంలో ఆసుపత్రిలో ఇన్‌బిల్ట్ మల్టీ మోడ్ వెంటిలేటర్, మాన్యువల్ అనస్థీషియా బోయాల్స్ ఆపరేటర్ వర్క్ స్టేషన్ పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరికరాల వల్ల రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. శ్వాసనాళాలలో ఎంత గాలి, బ్లడ్‌ప్రెజర్ కావాలో ఆటోమెటిక్ తీసుకునే సదుపాయం ఈ మిషన్‌లో ఉందన్నారు. ఇటువంటి పరికరాలు కార్పొరేటర్ సెక్టార్స్‌లో కూడా ఉండవన్నారు. ఈ మిషన్ల కొనుగోలుకు అనుమతులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్‌ప్రిన్సిపాల్ హరిచరణ్, డాక్టర్లు, హేమనళిని, విశాల, కొండారెడ్డి, సుధీర్, వెంకటరమణ, శివబాలనగాంజన్ పాల్గొన్నారు.


పరికరాలను ప్రారంభిస్తున్న దృశ్యం

## కుంగిన హొళగుంద ఎస్ఎస్ ట్యాంక్ గట్టు


కుంగిన ట్యాంక్ గట్టు దృశ్యాలు

(మొదటిపేజీ తరువాయి)

దివంగత మాజీ ఎమ్మెల్యే పాటిల్ నీరజారెడ్డి సహకారంతో సమ్మర్ స్టోజ్ ట్యాంక్‌ను నిర్మించారు. ట్యాంక్‌ను నిర్మించి 8 ఏళ్ళకే గట్టు కుంగిపోవడంతో నిర్మాణం నాసిరకంగా, నాణ్యతగా లేకపోవడంతో ట్యాంక్ గట్టు కుంగిందని ప్రజలు విమర్శిస్తున్నారు. ట్యాంక్ గట్టుకు బీటులు వారి పగళ్ళు వచ్చాయని గతంలో పత్రికలో వార్తలు ప్రచురించిన అధికారులు పర్యవేక్షించి ఏమి కాదని మరమ్మత్తులు చేయకుండా వదిలేశారు. ఇప్పుడు గట్టుకు ఒక భాగంలో కుంగిపోవడంతో ట్యాంక్‌కు గండి పడే ప్రమాదంగా మారింది. వచ్చే వేసవిలో తాగునీరు గ్రామాల ప్రజలకు ప్రశ్నార్థకంగా మారింది. కాగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమాచారం అందుకుని వెంటనే ట్యాంకును పర్యవేక్షించి పరిశిలించారు. కుంగిన గట్టుకు వెంటనే సదురు కంట్రాక్టర్ ద్వారా మరమ్మత్తులు చే యిస్తామని చెప్పారు.


కుంగిన ట్యాంక్ గట్టు దృశ్యాలు

# సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెలే.. ఏఐటీయూసీ


సమ్మె నోటీసులు అందజేస్తున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె చేపడతామని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ బుధవారం సమ్మె నోటీసును అంబేద్కర్ విగ్రహం వద్ద వినూత్న రీతిలో అంబేద్కర్‌కు సమర్పించారు. ఈసందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల పైన ప్రభుత్వాలకు ప్రభుత్వ అధికారులకు పలుమార్లు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. కనీస వేతన చట్ట ప్రకారం 26 వేలు తెలంగాణ కంటే అదనంగా ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇస్తూ వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. మినీ అంగన్వాడి సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా చేయాలన్నారు. మినీ అంగన్వాడి సెంటర్ల అంగన్వాడి టీచర్లకు సమాన వేతనం ఇస్తూ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ప్రమోషన్ వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచి రాజకీయ జోక్యం లేకుండా చూడాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేస్తూ అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్ గా మార్చాలన్నారు. సర్వీసులో ఉండి మృతి చెందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తూ బీమా అమలు చేయాలన్నారు. అంగన్వాడి సెంటర్ల అద్దెలు, 2017 నుండి టీఏ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యము కల్పిస్తూ రిటైర్మెంట్ వయసు 62 వరకు పెంచాలన్నారు. అంగన్వాడి సెంటర్ లోని లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక అంగన్వాడీల పై అధిక భారం పెడుతూ చాలీచాలని జీతంతో సరిపెడుతూ నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిసెంబర్ 8వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలు మూసి నిరవధిక సమ్మెలో పాల్గొంటామని వారు తెలిపారు. ఈ సమ్మెలో అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు అందరు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షురాలు వహీదా, ప్రధాన కార్యదర్శి ఇందుమతి, సంయుక్త కార్యదర్శి సుజాత, కోశాధికారి రహమత్, అంగన్వాడి సహాయక అధ్యక్షులు గుర్రమ్మ, ఉపాధ్యక్షులు పద్మ, సభ్యులు గౌరీ, ఈశ్వరమ్మ, సుజాత, సుమతి, భార్గవి, బాబు చాన్, మేరీ, పారిశుధ్య కార్మిక మండల అధ్యక్షురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ .అంబేద్కర్ 67వ వర్ధంతి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భం గామండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో బుధవారం ఫోరంఫర్ ఆర్టీఐ జిల్లా కమిటీ సభ్యులు బోగ్గుల తిక్కన్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెద్దకడ బూరు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం నెంబరు-2 లో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎంపి. యువరాజు మాదిగ. అలాగే జగతప్ప సతీష్ మాదిగలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అధేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడిసే నర్సింహులు. మండల కాంగ్రెస్ పార్టీ నేతలు గిడ్డయ్య. నాగరాజు. చిరంజీవి. తిక్కన్న. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈసందర్భంగా బోగ్గుల తిక్కన్న మాట్లాడుతూ. సామాజిక అసమానతలు. నిర్మూలనకు జీవితాంతము పోరావటంచేసి అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరగాలన్న దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం ఆచరణీయమని ఆయన అన్నారు..సమాజంలో మహిళలకు సముచితస్థానం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు దళితసంఘాల నాయకులు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


SANTHIRAM ENGINEERING COLLEGE (AUTONOMOUS)
Approved by A.I.C.T.E - New Delhi:
Permanently Affiliated to JNTUA, Ananthapuramu
Accredited by NAAC "A" Grade, Accredited by NBA (ECE&CSE)
An ISO 9001:2015 Certified Institution, 2(f) & 12(B) recognition by UGC Act,1956
NH-40, NANDYAL- 518501, A.P. Ph.: 9866308475 / 9989129091

SPOT & CATEGORY – B ADMISSIONS
for I- MBA & I-MCA for the Year 2023-24

The eligible candidates are required to attend in person along with Original certificates and requisite Fee on 08.12.2023 (Friday) at 9.30 AM for Spot admissions.
Applications are invited from the eligible candidates for admission into the I – MBA & I-MCA Category – B Seats Under Management Quota for the Academic Year 2023-24. Filled in applications should reach to the office along with required documents and Fee on or before 13.12.2023 for Category - B admissions. Application form other guide lines for Spot and Cat-B admissions can be obtained from the office or download from the College website : www.srecnandyal.edu.in.
These admissions will be made as per the guidelines by the Convener, APICET-2023 and subject to ratification by the competent authority.
For more details visit www.sarcnandyal.edu.in PRINCIPAL


## శనగల మాత్రలు మింగి వ్యక్తి ఆత్మహత్య

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలం కల్వటాల గ్రామానికి చెందిన మహబూబ్ పీరా (31) తండ్రి మహమ్మద్ హనీఫ్ బిటెక్ వరకు చదువుకొని ప్రస్తుతం బెంగులూరు నందు ప్రవేయిటు కంపెనీలో ఉద్యోగం చేయుచున్నారు. వీరి తల్లిదండ్రులకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు సంతానం కాగా వారిలో ఇతను పెద్దవాడు. వీరికి ఒకటిన్నర ఎకరా పొలం కలదు. చదువుకు తగ్గ ఉద్యోగం రాకపోవడం, ఆర్థిక ఇబ్బందులు, నెల కొందట చెల్లి పెళ్లి చేయడం ద్వార ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై ఇంటికి పెద్ద వాడిగా ఉంటూ ఏమి చెయ్యలేకున్నాననే నిస్సాహాయతతో మనస్థాపానికి గురై క్షనికావేశంలో నిన్న రాత్రి అనగా 05.12.2023 వ తేదీన రాత్రి సుమారు 10గంటల సమయంలో శనగలకు పెట్టే మాత్రలు మింగారు. దీంతో చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఈ రోజు చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రమేష్ రెడ్డి తెలిపారు.

# బీసీ కాలనీలోని ఇళ్ళలో చోరీలు

బెంబేలెత్తేస్తున్న ప్రజలు..కొరవడిన పోలీసుల నిఘా


బీరువాను పగులగొట్టిన దృశ్యం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ప్యాపిలి పట్టణంలోని బీసీ కాలనీలో గత రెండు రోజుల క్రితం మూడు ఇళ్లలో దొంగతనాలు జరిగాయి. దీంతో పట్టణ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారు. వివరాలలోకి వెళితే పట్టణంలోని బీసి కాలనీలో నివాసం ఉం టున్న ప్రసాద్ తన సోదరుడు నోముల చేయడంతో, సోదరుడి ఇంటికి కుటుంబంతో కలిసి వెళ్ళాడు. ఇంటిలో ఎవ్వరు లేరని గమనించిన దొంగలు ఇంట్లోకి చొరబడి చందన బ్రదర్స్ షాపులో కొన్న రెండు తులాల బంగారు నాణెం, ఒక జత బంగారు కమ్మ లు, ట్రంకు పెట్టెలోని పట్టుచీరెలు, దేవుడి పటాల దగ్గర ఉంచిన మట్టి హుండిని పగులగొట్టి అందులో ఉన్న నగదును దొంగతనం చేశారు. అలాగే జింకల లక్ష్మిరంగమ్మ కడప జిల్లాలోని అక్క దేవతల దర్శనార్థం వెళ్ళడంతో ఎవ్వరు లేని సమయం చూసుకొని ఇంటిలో దొంగలు చొరబడి ఇంటి తాళాలు, బీరువా పగులగొట్టి రూ.10వేల నగదు, 20 తులాల వెండి పట్టీలు, తాళిబొట్టు, మాటీలు, కళ్వర్లను ఎత్తుకెళ్ళారు. అదే కాలనీకి చెందిన జెర్రికొం డ ఇంటిలో చొరబడిన దొంగలకు ఏమి దొరకపోవడంతో ఎటు వంటి దొంగతనం జరగలేదు. వెంటనే బాదితులు బుధవారం ప్యాపిలి పోలీసుస్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే జగనన్న పాలన


అంబేద్కర్‌కు పూలమాల వేస్తున్న బొజ్జమ్మ

**దేవనకొండ, మేజర్ న్యూస్ :** డా..బిఆర్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తికి అనుగుణంగానే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని వైయస్సార్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుదవారం మండల కేంద్రమైన దేవనకొండ బస్టాండ్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అగ్ని ప్రమాదంలో నష్టపోయిన దళిత రామాంజినేయులు కుటుంబానికి రెండు క్వింటాలు బియ్యాన్ని పంపిణీ చేశారు. గతంలోనే 10 వేలు ఆర్థిక సహాయం చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ నాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలనే సంకల్పంతో భారత రాజ్యాంగాన్ని రచించాడని కొనియాడారు. మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ ఆశయాలను దృష్టిలో పెట్టుకుని ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేల నే ధ్యేయంతో ముందుకెళుతున్నాడని కాబట్టి ప్రతిక్కరూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి రామచంద్ర నాయుడు,దేవనకొండ యంపిటిసి తపాలా శ్రీనివాసులు నాయుడు,మాజీ యంపిటిసి ఎర్రగోటి శేఖన్న,మాజీ సర్పంచ్ రాజన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్


రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గంజహళ్లి గ్రామ హంద్రీనది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను గోనెగండ్ల ఎస్.ఐ. తిమ్మారెడ్డి బుధవారం సీజ్ చేశారు. ట్రాక్టర్‌ల యజమానుల పై కేసు నమోదు చేశారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు పెద్దకడుబూరు మండలం హనుమాపురం గ్రామానికి చెందిన ఈడిగ శ్రీనివాసులు,లస్కర్ వెంకటేశ్వర్లు తమ ట్రాక్టర్తో గంజహళ్లి గ్రామ శివార్లలో ఉన్న హంద్రీ నది నుంచి అక్రమంగా ఇసుకను తరిలిస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి తన సిబ్బందితో హంద్రీనదిలోకి వెళ్లారు. అక్కడ ఇసుకను వేసుకొని వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న ట్రాక్టర్లను గమనించి ట్రాక్టర్లను స్టేషనీకి తీసుకువచ్చి సీజ్ చేశారు. వీటి యజమానుల పై కేసు నమోదు చేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# రాజ్యాంగ రూపకర్తకు ఘన నివాళి

**మహానంది, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించారు. బుధవారం మహానంది వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ కేఎస్ఎస్ నాయక్ ఆధ్వర్యంలో, తహశీల్దార్ కార్యాలయంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ అధికారులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతిని నిర్వహించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సామాజిక, న్యాయ, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడుగా, ఆర్థిక వేత్తగా స్వాతంత్ర్య పత్రికలలో ప్రచురణ దళితుల సామాజిక, రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని కొనియాడారు. వ్యవసాయ కళాశాలలో ఓఎస్ఏ డాక్టర్ పి.రమేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ ఇంచార్జి డాక్టర్ బి.సరోజినీ దేవి, డాక్టర్ సంతోష్ కుమార్, వ్యవసాయ కళాశాలలో ఇంచార్జి ఏఓ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## 8వ జిల్లాస్థాయి టెన్నికాయిట్ ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 8వతేదీన నగరంలోని బిక్యాంపు క్రీడామైదానంలో జిల్లాస్థాయి సీనియర్ స్త్రీ, పురుషుల టెన్నికాయిట్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా టెన్నికాయిట్ సంఘం ప్రధాన కార్యదర్శి రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28వతేదీ నుంచి 30వతేదీ వరకు శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో కర్నూలు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు రూ.10లు ప్రవేశ రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు. 9398401721 ఫోన్‌నెంబ రును సంప్రదించాలన్నారు.

రాజ్యాంగ పితామహుడు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**కోసిగి మేజర్ న్యూస్:** భారతదేశానికి రాజ్యాంగాన్ని లిఖించిన పితామహుడు డాక్టర్ అంబేద్కర్ అని ఎంఆర్‌పియస్ నాయకులు నాగరాజు, సామెల్, వందగల్లు నరసింహులు అన్నారు. బుధవారం కోసిగి, వందగల్లు గ్రామాలలో డాక్టర్‌అంబేద్కర్ 67వ వర్ధంతిని ఎంఆర్‌పియస్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టారు. భారతదేశ మొట్టమొదటి కేంద్రనాయ్యశాఖ మంత్రిగా పనిచేస్తూ విదేశీ సమస్యల నుండి ఎకనామికల్ డాక్టరేట్‌ను పొందడం జరిగిందన్నారు. అలాగే కులం నిర్మూలన, అంటరానితనం వంటి వాటిని నిర్మూలించేందుకు ఎంతో కృషిచేశారన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పియస్ నాయకులు పాల్గొన్నారు.

# మునగతో ఎకరానికి రెండు లక్షలు ఆదాయం

జిల్లా అంబుట్ పర్సన్ సురేందర్ రెడ్డి

**పాములపాడు మేజర్ న్యూస్ :** మునగ పంటతో ఎకరానికి రెండు లక్షల రూపాయల వరకు రైతుకు ఆదాయం కలుగుతుందని జిల్లా అంబుడ్స్ పర్సన్ సురేందర్ రెడ్డి అన్నారు బుధవారం జూటూరు తుమ్మలూరు గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో భాగంగా టెంకాయ మొక్కలను మునగ పంటలను పరిశీలించారు అత్యధిక పోషకాలు ఉన్న టెంకాయ పంటను మునగ పంటను జాగ్రత్తతో సంరక్షించుకోవాలన్నారు అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఆర్థిక సంవత్సరం పనులు గుర్తించి ప్రజలకు రైతులకు ఉపయోగపడేలా నాణ్యతతో పనులు చేయాలని అన్నారు ఉపాధి హామీ పథకంలో ప్రతి కూలికి 275 రూపాయలు వచ్చే విధంగా పనులు చేయించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపికృష్ణ ఏపీఓ విమలమ్మ ఉపాధి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న జనసేన నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో 67వ అంబేద్కర్ వర్ధంతి వేడుకల్ని నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు కాసా రవి ప్రకాష్ కర్ణం రవి రాహుల్ సాగర్ బజారి మాట్లాడుతూ అస్తమించని సూర్యు డు, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్.బి.ఆర్.అంబేద్కర్ భారతదేశం కోసం బడుగు బలహీన వర్గాల కోసం చాలా కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్ పరశురాం నరేష్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాజ్యాంగ పితామహుడు దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి చాగలమరిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాగలమర్రిలోని క్రైస్తవ ఫెలోషిప్ హాస్పటల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకురాలు మాణిక్యమ్మ, పలువురు ప్రజా సంఘాల నాయకులు నాగేష్ రమేష్,తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.

## భారత రాజ్యాంగ నిర్మాత మన అంబేద్కర్



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత మన అంబే ద్కర్ అని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జాన్‌విల్సన్ అన్నారు. బుధవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 67 వ వర్ధంతిని నిర్వహించారు. అనం తరం పాతబస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రపంచ దేశాల రాజ్యాంగాలను చదివి భారత రాజ్యాంగ నిర్మించి, దళిత, గిరిజన, బడుగుబలహీన వర్గాల తలరాతలు మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు సుధాకర్‌బాబు, కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు కరుణాకర్‌బాబు, దామోదరం రాధాక్రిస్న, బతుకన్న, పోతుల శేఖర్, ప్రమీల, షేక్‌ఖాజాహుసేన్, సత్యరాజు, రాజేం ద్రప్రసాద్, సుబ్రమణ్యం, కృష్ణారెడ్డి,, కరుణమ్మ, లలిత, సాయి, భార్గవి, హైమావతి పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుద్యాల గ్రామంలో ఎంఆర్‌పీయస్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంఆర్‌పీయస్ జిల్లా నాయకులు రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. పేద కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ అణగారిన వర్గాల కోసం ఎన్నో చట్టాలను తెచ్చిన మహోన్నత వ్యక్తని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీయస్ మండల నాయకులు ఓబులేషు, శ్రీనివాసులు, విష్ణు, మల్లేష్, జయమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దాం



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** కోడుమూరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంధ్రయ్య, మండల కార్యదర్శి నాగేష్, మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మునిస్వామిలు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి జోహార్లు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను సాధిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఈరన్న, రామ్మోహన్, గోరంట్ల వెంకటరాముడు, వేముగోడు చంద్ర, ముల్లగుర్తి మద్దిలేటి, వార్డు మెంబర్ విష్ణు, మద్దిలేటి, రాజు, న్యాయవాది శంకర్, పూలశేఖర్, ముస్లింమైనార్టీ నాయకులు ముస్తాఫా పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు




అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన తాలూకా నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు ఇరిగేల బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగేల బ్రదర్స్ విశ్వనాథ రెడ్డి,ఇరిగెల ప్రతాప్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, జనసేన తాలూకా సమన్వయకర్త మైలేరి మల్లయ్య, ఆళ్లగడ్డ తాలూకా జనసేన ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య, సిరివెళ్ల మండల జనసేన నాయకులు పసుల నరేంద్ర, గౌస్ బాష,తేజ, షేక్ మహబూబ్ బాషా, జ్ఞాన సుందరం, రమణ, చంద్రబాబు, షరీఫ్ తదితరులు బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాత్రి అనక పగలనక నిద్రాహారాలు మాని ప్రజల కోసం రాజ్యాంగాన్ని రచించారని, ఆయన కన్నీటితో రాసిన అక్షరాలే ఈ దేశ ప్రజల తలరాత అయిందని అన్నారు.ఆయన చనిపోయిన రాజ్యాంగం రూపంలో నిత్యం బ్రతికి ఉన్నారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లి రాజ్యాధికారాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

## గోనెగండ్లలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్లలో బుధవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను మండల టీడీపీ కార్యాలయం నందు టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో నవడమే ఆయనకు ఎనం ఇచ్చే పెద్ద నివాళి అని వారన్నారు. ఆయన దేశానికి చేసిన సేలను గుర్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బేతాలబడేసా, తిరుపతయ్యనాయుడు, రమేష్ నాయుడ చంద్రశేఖర్, మిన్నల్ల, కొత్తింటి ఫకృద్దీన్, అద్వకేట్ వెంకటేష్, రామాంజినేయులు, భారతం రహంతుల్లా, షాషావలి, హరి కృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేంపెంట సొసైటీకి కోటి రూపాయలు మంజూరు

### రైతులకు పూర్తి సహకారం అందిస్తా.. సొసైటీ చైర్మన్ వెంకటస్వామి



**పాములపాడు, మేజర్ న్యూస్ :** రైతులకు పూర్తి సహకారం అందిస్తానని వేంపెంట సింగల్ విండో సొసైటీ చైర్మన్ వెంకట్ స్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రం లో విలేకరులతో మాట్లాడుతూ 2023 -24 సంవత్సరానికి కోటి రూపాయలు రైతు నేస్తం కింద మంజూరు అయ్యాయని తెలిపారు ఒకటి నుండి ఐదు ఎకరాల లోపు రైతులకు 10 లక్షలు రుణం ఇచ్చే అవకాశం ఉందన్నారు నీటిపారుదల పొలాలకు ఎకరానికి రెండు లక్షలు వర్షాధార భూములకు ఎకరాకు లక్షన్నర చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అలాగే రాజన్న చేయూత కింద 20 లక్షల నిధులు ఉన్నట్లు వివరించారు రైతులందరూ ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని పొలాల్లో మంచి దిగుబడి సాధించి అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. సకాలంలో రుణాలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు నిధుల మంజూరు పై ఇటీవల కే డి సి సి చైర్మన్ విజయ మనోహరిని కలువగా ఆమె సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయించారని తెలిపారు ఈ సమావేశంలో సీఈఓ సునీల్ జె సి ఎస్ మండల కన్వీనర్ టిఎన్ఆర్ నాగరాజు లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అమలు చేసేలా చూడాలి

**ఆదోని, మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అమలు చేసేలా చూడాలని మార్కెట్ యార్డు ఛైర్మన్ నజీర్ అహ్మద్, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, జెసిఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదన్ శర్మలు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు 23వ వార్డు ఇంచార్జీ మాధవరెడ్డి అధ్యక్షతన అధ్యక్షతన మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు అమ్మ ఒడి, వసతి దీవెన, పొదుపు మహిళలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా వంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అనంతరం సంక్షేమ పథకాల వివరాల బోర్డును వారు ఆవిష్కరించి, జెండాలను ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్



పథకాలను వివరిస్తున్న మున్సిపల్ ఛైర్మన్, జెసిఎస్ టౌన్ కన్వీనర్

నాయకులు నరసింహులు, వీరభద్రరెడ్డి, వెంకప్ప, రఘు,మస్తాన్, రాఘవరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరు బడిలోనే ఉండాలి..ఎంఈఓ మేరి సునీత

**గడివేముల, మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలందరు బడిలోనే ఉండాలని ఎంఈఓ మేరి సునీత అన్నారు. బుధవారం మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో వాలంటీర్లతో, సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి 18 సంవత్సరాల పిల్లలందరు పాఠశాలలో నమోదు అవ్వాలని ఎవ్వరూ కూడ బడి బయట ఉండరాదని తల్లిదండ్రులు పిల్లలకు కూలీలకు పంపకూడదని అలాగే 18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయరాదని అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు హజరత్ హుసేన్‌లను మండల అబ్జర్‌వర్‌గా నియమించారని మండల పరిధిలో వాలంటీర్లతో సమావేశమై విద్యార్థులు నమోదు అయ్యారా లేదా అని పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు నివేధిక అందజేస్తారని అన్నారు. వీరితోపాటు మండల అధికారులు, మండల అభివృద్ధి అధికారి శివ మల్లేశ్వరప్ప, పెసరవాయి, కరిమద్దెల తహశీల్దార్ శ్రీనివాసులు, గడివేముల-1, గడివేముల-2 గ్రామాలలో, ఈఓఆర్‌డి అబ్దుల్ ఖాలిక్, మంచాలకట్ట, గని, ఒండుట్ల గ్రామాలలో ఎంఈఓ-1 మేరి సునీత బిలకల గూడూరు, బూజునూరు, కొర్రపోలూరు గ్రామాలలో ఎంఈఓ-2 విమల వసుంధర దేవి చిందుకూరు, గడిగరేవుల, కొరటమద్ది, దుర్వేశి సచివాలయ పరిధిలో అన్ని గ్రామాలలో పరిశీలిస్తారని ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలని కోరారు.



# ఓటరు జాబితాలో అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే బీవీ



ఫిర్యాదును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఓటరు జాబితాలో చోటు చేసుకున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలనిమాజీ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఎన్నికల అధికారులకు బుధవారం ఫిర్యాదు చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ గురురాజా రావుల ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు, బీఎల్ఓలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాసరారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న చనిపోయిన, ఒకే వ్యక్తి రెండు చోట్ల ఓట్లు కలిగి ఉన్నాయని తదితర వాటి గురించి వివరాలతో ఎన్నికల అధికారికి తెలిపారు. కొంతమంది బిఎల్వోలు సక్రమంగా పనిచేయడం లేదని తెలిపారు. ఆధారాలు ఇచ్చినప్పటికీ కూడా డబల్ ఓట్లను ఎందుకు తొలగించడం ఆయన అధికారులకు ప్రశ్నించారు. ఈనెల తొమ్మిదో తేదీ వరకే అవకాశం ఉందని అవకతవకలపై గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తుది ఓటర్ జాబితా పారదర్శకంగాచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎన్నికల అధికారులు మాట్లాడుతూముసాయిదా ఓటర్ జాబితాపై అభ్యంతరాలు తెలపడానికి ఈనెల తొమ్మిదో తేదీ వరకుగడువు ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని చనిపోయిన ఓటర్లు, వలస వెళ్లిన ఓటర్లు, డబుల్ ఎంట్రీ లు ఉంటే తక్షణమే తొలగించే విధంగా అభ్యంతరాలు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బారాయుని సన్నిధిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పూజలు



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్:** నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్. కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామిని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆర్.వెంకట రమణ బుధవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రమణ్యే శ్వర స్వామి, నాగ లింగేశ్వర స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించా రు. అనంతరం ఆశీర్వాద మండపం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకట రమణకు స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు క్రిష్ణయ్య స్వామి, ఆరోగ్య సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# అవుకులో అందని అభివృద్ధి–బీసీ జనార్ధన్ రెడ్డి

**అవుకుమేజర్,న్యూస్‌:** అవుకు పట్టణంలో ఎటువంటి అభివృద్ధి గత నాలుగున్నర సంవత్సరాలుగా లేకుండా పోయిందని ఈ విషయంలో అవుకు ప్రజలు దారుణంగా మోసపోయారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రమైన అవుకులో బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుకు పట్టణంలో రోడ్లు దారుణంగా మురికి కూపంలాగా తయారయ్యాయని డ్రైనేజి వ్యవస్థ దారుణంగా తయారైందని ఆరోపించారు. సంక్షేమ పథకాలను నిబంధనల పేరిట తూట్లు పొడిచి పేద ప్రజలను నిలువునా మోసం చేసిన సైకో జగన్ మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. ఎస్.ఆర్.బి.సీ కాలనీలో ఇచ్చినటువంటి ఇండ్ల పట్టాలు ఎటువంటి అనువైన యోగ్యం కానివని అవి ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాగే డీకేటి పట్టాలు రైతులకు అనువైనవి కావని వ్యవసాయానికి ఏమాత్రం పనికిరాని వాటిని ఇచ్చి వారిని ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. ఇంట్లో ఫ్యాను వేయాలి అంటేనే భయపడే విధంగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని ఎస్.సి, ఎస్టీలకు విద్యుత్ 200యూనిట్లు దాటితో అధిక బిల్లులతో వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలుగుదేశం పాలనలో ఇటువంటివి ఉండేవి కావని అన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తామని బీసీ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాబు ప్రకటించిన 6పథకాలను ప్రజలకు తెలియజేశారు. అవుకు పట్టణంలో 2014 నుంచి 19 వరకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 315లక్షలతో అభివృద్ధి చేసినట్లు లెక్కలతో సహా గ్రామ ప్రజలకు వివరించారు. ఇంకా 345లక్షల రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అవుకు మండలం క్లస్టర్ ఇంచార్జి అరున్ కుమార్ నాయక్, తిక్కన్న, దంతెల రమణ, తెలుగు యువత అధికార ప్రతినిధి ఎస్. వెంకటరాములు నాయక్, బూత్ ఇంచార్జింగ్ పురికోస శీను, తిరుమల నాయక్, షేక్షావళి, బోయ జగన్, ఇస్మాయిల్, సూరీ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



అవుకులో పర్యటన చేస్తున్న మాజీ బీసీ జనార్ధన్ రెడ్డి

# ప్రజలందరికీ సూపర్ సిక్స్ పథకాలు– బీసీ ఇందిరమ్మ



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలందరికీ సంక్షేమం చేకూరుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ అన్నారు. బుధవారంనాడు బనగానపల్లె పట్టణంలోని ఓంశాంతి కాలనీ బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అందించబోయే సూపర్ సిక్స్ పథకాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాబోయే 2024 ఎన్నికల్లో బీసీ జనార్ధన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు శీనయ్య, లాయర్ నాగేంద్ర, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఖాసీం, టిప్‌టాప్ కలాం, క్రిష్ణా నాయక్, మద్దిలేటి రెడ్డి, మహేశ్వర రెడ్డి, దివాకర్ రెడ్డి, నాగిరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ కప్ పోటీల్లో శ్రీసుధా సిబిఎస్‌ఈ విద్యార్థుల పతకాల పంట




విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

**డోన్, మేజర్‌న్యూస్‌:** ఈనెల 3వ తేదిన కర్నూలు నగరంలోని దేవి ఫంక్షన్ హాల్ నందు ఏబి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ సౌత్ ఇండియా కరాటే పోటీలలో పట్టణానకి చెందిన శ్రీసుధా (సిబిఎస్‌ఈ) స్కూల్‌కు చెందిన విద్యార్థులు పతకాలు సాధించినట్లు స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ రంజన్ అభినందించారు. ఈ సందర్భంగా బుధవారం స్కూల్ నందు ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులు కరాటేలోని కటా, కుమితి విభాగాలలో అశ్వద్‌రెడ్డి, సోహిత్, సాకేత్, బాలాజీ, సాత్విరెడ్డి, అశిష్, రవళి, తన్విరెడ్డిలు బంగారు, సిల్వర్, బ్రాంజ్ పతకాలు సాధించడంతో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ రంజన్, కోఆర్డినేటర్ హెప్సిబా, మాలతిలు విద్యార్థులను, కరాటే మాస్టర్ రమణను అభినందించారు. ఈ కార్యక్రమంలో హనర్బుల్ డైరెక్టర్ సుదర్శన్, ప్రిన్సిపాల్ అవాజ్‌లు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి



**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మురళీరెడ్డి అన్నారు. బుధవారం కోసిగిలోని 3వ వార్డు, కాశీంగడ్డ కాలనీల్లో తాగునీటి కొళాయిలు సర్పంచ్ అయ్యమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. 3వ వార్డు కాశీంగడ్డ కాలనీవాసులకు తాగునీటి సమస్య ఉండడంతో కాలనీవాసులకు ప్రత్యేక పైపులైన్లనుచేసి కొళాయిలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. 3లక్షల నిధులతో కొళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.త్వరలో కోసిగి గ్రామానికి ఇంటింటి కొళాయి ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**సజ్జలగుడ్డంలో వైఎపినీడ్స్ జగన్:** మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామంలో వైఎపినీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ నర్సమ్మ, కురువ మల్లయ్య, వెంకటేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి జెసియస్ కన్వీనర్ మురళీరెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఈరన్న, నాడుగేని నరసింహులు, బెట్టన్నగౌడు, మంగమ్మ, నాగరాజు, షవకత్‌అలి, మాణిక్యరాజు, ఉస్మాన్, బండ్లగోవిందు, రాజేష్, యరకుల లక్ష్మన్న పాల్గొన్నారు.

### ఓటర్ల జాబితా నమోదుకు

# డాక్యూమెంట్లు తప్పనిసరి

**– తహశీల్దార్ జయప్రసాద్**

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమంలో 2,3వ తేదీలలో స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత డాక్యూమెంట్లను ఫైల్ చేసుకున్న తరువాతనే ఓటర్ల జాబితాలో పొందుపర్చాలని తహశీల్దార్ జయప్రసాద్ బి.ఎల్.వొలకు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన దొర్నిపాడు తహశీల్దార్ కార్యాలయం నందు బిఎల్‌వొలు , వి.ఆర్.ఒలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఓటరు నమోదుకు ఫారం – 6 , తొలగించడానికి ఫారం – 7, మార్పులు చేర్పులకు ఫారం – 8 సంబంధిత డాక్యూమెంట్లను గ్రామానికి చెందిన బి.ఎల్.వొ రిజిష్టర్‌లో వ్రాసుకొని కార్యాలయానికి సమర్పించాలని ఆయన బిఎల్‌వొలకు సూచించారు. అనంతరం ఆళ్లగడ్డ నుండి తహశీల్దార్ కార్యాలయానికి డెమో కింద వచ్చిన ఈవిఎంను ఎలా వాడాలో వాడకంపై బిఎల్‌వొలకు అవగాహన కల్పించారు. బి.ఎల్.వొలు గ్రామాలలోని ప్రజలకు ఈవిఎం ఎలా వాడాలో అవగాహన కల్పించాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్, ఆళ్లగడ్డ ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ శేఖర్, వి.ఆర్.వొలు, బి.ఎల్.ఒలు పాల్గొన్నారు.

# మళ్లీ జగనన్న సీఎం కావాల్సిందే



**తుగ్గలి, మేజర్ న్యూస్ :** రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని రాంకొండ సర్పంచ్ సలహాదారు డు, వైసీపీ నాయకుడు పాటిల్‌సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం రాంకొండ గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గతటీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కేవలం వారి అనుచరులకు మాత్రమే అందేవని, అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. గ్రామాల్లో మరింత అభివృద్ధి జరగాలంటే వచ్చే ఎన్నికల్లో సీఎంగా మళ్లీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకుందామన్నారు. అంతముందుకు వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈవోఆర్డీ తిరుపాల్‌యాదవ్, పంచాయతీ కార్యదరిశ అంకాలప్ప, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# అహోబిలేసుని సన్నిధిలో ఎమ్మెల్యే గంగుల

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**



ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల నాని బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన రాక సందర్భంగా అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువుదిరిన శ్రీ ప్రహ్లాద వరదస్వామి, అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే గంగుల నానిని అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షుడు గోపవరం నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో రాణించండి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**



జిల్లా ఫెన్సింగ్ క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి పతకాలే లక్ష్యంగా రాణించాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి ఫెన్సింగ్ ఎంపిక పోటీలను డీఎస్‌డీఓ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ విజయనగరంలో జరిగే పోటీల్లో జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభ చూపాలన్నారు. జిల్లా క్రీడా శాఖ ఫెన్సింగ్ శిక్షకులు మహేశ్వరరావు, వాలీబాల్ శిక్షకులు రవికుమార్, జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు నీలమణికంఠ, రమణయ్య పాల్గొన్నారు.

సూర్య

గురువారం | 07 డిసెంబర్ 2023

# యావత్‌జాతికి స్పూర్తిదాయకుడు బిఆర్ అంబేద్కర్ : ఎమ్మెల్యే

- బస్సుయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పని చేశా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత యావత్‌జాతికి సూర్పిదాయకుడు డాక్టర్ బిఆర్ అంబెద్కర్ అని, అలాంటి మహనీయున్ని సర్మించుకొని ఆయన బాటలో నడవాలని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. అంబెద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో శిల్పా ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ భారత జాతి గర్వపడేలా రాజ్యాంగాన్ని రచించి అన్నివర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించిన మహా మేధావి అంబెద్కర్ అని అన్నారు. అలాంటి వ్యక్తులను ఆశయ సాధనకు కృషి చేస్తు స్పూర్తిగా ఆయన బాటలో నడవాలని అన్నారు. నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరులో నిర్వహించిన బస్సుయాత్ర విజయవంతమైందని, మహా జాతరను



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా

తపలించేలా బస్సుయాత్ర సాగిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం రజక సంఘం నాయకులు శిల్పా సన్మానించి , దోబిఘాట్ వద్ద ఉన్న సమస్యను శిల్పాకు వివరించారు. స్పందించిన ఆయన అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి ధ్యేయంగా కులమతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమాభివృద్ధి చేశానని అన్నారు. ఎక్కడ సమస్య వచ్చినా కులమతాలు, పార్టీలు చూడా కుంద సొంత నిధులతో సహాయం అందించి సేవలందించానని, శిల్పా అంటే నియోజకవర్గంలో సేవకు మారుపేరుగా నిలిచారనే విషయం మీ అందరికి తెలుసునని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని



అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

అన్నారు. రాజకీయం చేసేందుకు, డబ్బులు సంపాదించుకునేందుకు తాను రాలేదని, శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలను సేవచేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చాన అన్నారు. తాను చేసిన కార్యక్రమాలే తనకు శ్రీరామ రక్షగా నిలిచి నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం మిచౌంగ్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి పంట గింజ గట్టిబడి కోతకు సిద్ధంగా ఉన్న వరిలో సత్వరం మిషన్లు ఉపయోగించి వచ్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించుకోవాలని రైతులకు తెలిపారు. అలాగే వరిపంటను కోసి పొలాల్లో అలాగే ఉన్నప్పుడు వెంటనే అనువైన స్థలానికి చేర్చుకోవాలని తెలిపారు. తడిసిన వాటికి మొలకలు రాకుండా 5శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలన్నారు. తెగుళ్లు వచ్చే అవకాశం ఉన్నందున అధికారుల సూచనల మేరకు మందులు వాడాలన్నారు. వరిపంటలో నీరు ఉన్నప్పుడు నీరు కాల్వల ద్వారా తీసి వేయాలన్నారు. పత్తిపంట కోతకు కాయలు వచ్చి పత్తి లేతకు సిద్ధమైన కాయల నుంచి విచ్చుకున్న పత్తిని తీయడం మంచిదన్నారు. శనగ పంట నీట మునిగినప్పుడు మురుగునీరు తీసివేసి తగిన మోతాదులో మందులు చల్లాలన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను బట్టి చూసుకోవాలన్నారు.

# వైసీపీకి ప్రజలు బుద్ధి చెబుతారు

## - రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజర్ కిరణ్మయి



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్‌ఆర్గనైజర్ కిరణ్మయి అన్నారు. కోడుమూరు పట్టణంలోని హంపయ్య సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి కిరణ్మయి దంపతులు పూలమాలలేసి ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కిరణ్మయి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ కుల నిర్మూలన కోసం కృషి చేశాన్నారు. భారతదేశ రాజ్యాంగ స్పూర్తిదాతను ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరి కేసీఆర్‌కు బుద్ధి చెప్పినట్లే ఆంధ్రప్రజలు కూడా మార్పు కోరుతున్నారన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో నాకు బంధుబలగం ఉందని, మిత్రులు ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఈరన్న, రాజు, గౌరీ, తులసి, పూర్ణచంద్రరావు, లేపాక్షి పాల్గొన్నారు.

# ఏపీ టైట్లింగ్ యాక్ట్-2022ను రద్దు చేయాలి

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఏపీ టైట్లింగ్ యాక్ట్-2022ను వెంటనే రద్దు చేయాలని బుధవారం న్యాయ వాదులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కోర్టు విధులు బహిష్కరించి జిల్లా కోర్టు నుంచి రాజ్‌విహార్ వరకు బైక్ ర్యాలీ చేశారు. అక్కడ మానవహారం



చర్చిస్తున్న న్యాయవాదులు

గా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ యాక్ట్ వల్ల చిన్న, సన్నకారు రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అనంతరం కర్నూలు జిల్లా అడ్వకేట్స్ బార్‌లో సీనియర్ న్యాయవాదులతో యాక్ట్ రద్దు, భవిష్యత్తు కార్యచరణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగభూషణంనాయుడు, జనరల్ సెక్రటరీ చక్రపాణి, కన్వీనర్ జయరాజ్, ఓంకార్, రామసుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, బి.వి.రమణారెడ్డి, నరేంద్రనాథ్, జోగయ్యశర్మ, మురళి, ఇంద్రవిజయరావు, చంద్రుడు, శ్రీనివాసరెడ్డి, లక్ష్మినారాయణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

## రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : ఎం.వి.ఐ

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం బేతంచెర్ల పట్టణంలోని పలక చింతమాను ఆంజనేయస్వామి సమీపంలో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లారీ,ట్రాక్టర్ , ఓనర్లకు మోటార్ సైకిల్ వాహనదారులకు,డ్రైవర్లకు డోన్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివశంకర్ నాయక్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ లారీ, ట్రాక్టర్ డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని అతివేగం అనార్దలకు దారితీస్తుందని అన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో మనతో పాటు ఇతరుల కుటుంబలు గుర్తు తెచ్చుకోవాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు మోటార్ సైకిల్ వాహనాలపై వెళ్లే సమయంలో సమయ స్పూర్తితో,రహదారి నియమావళిని ఉల్లఘించకుండా నడపాలని తెలిపారు. అనంతరం లైసెన్సు పొందుటకు గల గుర్తుల సూచనలు, రోడ్డు నిబంధనల గుర్తుల సూచనలు వివరించారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

## - పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం నగరంలోని శరీన్‌నగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు సంగాల సుదర్శన్‌రెడ్డి, జయరాం, మిద్దె చిట్టెమ్మ, లక్ష్మికాంతరెడ్డి, ఎరుకలి వెంకటేశ్వర్లు,



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

నాయకులు ఉలిందకొండ రమణారెడ్డి, నాగమద్దిలేటి, శివారెడ్డి, సాఇయ, అల్లంబాష, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మారెళ్ళలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మారెళ్ళ గ్రామంలో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారుర. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఐ మల్లికార్జున పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ఎలా పరిపాలించాలో అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించారన్నారు. విగ్రహ దాత లొడ్డ విజయ్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌రవి, జొన్నగిరి ఎస్సీ హాస్టల్‌లో వార్డెన్ రమేష్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటరాముడుగౌడ్, సర్పంచ్ సలహాదారుడు సుధాకర్‌రెడ్డి, సీఆర్‌పీ నగేష్ పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘననివాళి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు నంద్యాల పార్లమెంటు డీసీసీ అధ్యక్షుడు జే.లక్ష్మినరసింహయాదవ్ నివాళులర్పించారు. బుధవారం కల్లూరు మండలంలోని దామోదరం సంజీవయ్య భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మినరసింహయాదవ్ భారతదేశానికి అంబేద్కర్ అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పఠాన్, నాగలింగం,



నివాళులర్పిస్తున్న దృశ్యం

సాంబశివుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కోసం స్థాపించినది బిసివై పార్టీ

## బిసివై జిల్లా సమన్వయ వారధి కంది వరుణ్‌కుమార్‌యాదవ్

**ఆలూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల కోసం అవిర్భావించిన పార్టీ బిసివై పార్టీ అని జిల్లా సమన్వయ సారధి కంది వరుణ్ కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం ఆదోని వైసిపి నాయకుడు దేవ మాట్లాడుతూ బీసీల కోసం వచ్చిన రామచంద్ర యాదవ్ బీసీల గురించి మాట్లాడాలని అధికార పార్టీ ఎమ్మెల్యే 500 కోట్ల గురించి మాట్లాడడం తప్పని నిన్న ఒక ప్రెస్ మీట్ లో చెప్పారు. అలాగే నిజం నిరూపించకుంటే గుడ్డలు ఊడదీసి కొడతాం,అమ్మ, అబ్బా అంటూ పెద్ద,పెద్ద మాటలు మాట్లాడారని అయ్యా దేవా మేము పాకిస్తాన్ లో ఉన్నామా లేక భారత్ లో ఉన్నామా గుర్తించాలని మాకు కార్యకర్తలు లేరా మీ ఎమ్మెల్యే,మీ సీఎం కి అధికారం శాశ్వతం అనుకుంటున్నారా మీరు కూడా బిసి నేత కదా గత కొన్నిఏళ్ల నుంచి రాజకీయ రంగంలో ఉన్న మీరు ఆదోని పట్టణంలో చికెన్ షాప్,బార్బర్, కిరాణా షాపు, ప్రతీదీఎమ్మెల్యే పర్మిషన్ తీసుకొని పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ షాప్ లు అన్ని బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ లవి కాదా,ఓట్లు వేసేది మాత్రం బీసీలు,గెలిచేది మాత్రం అగ్రవర్ణాలు. ఒకసారి మీరు కళ్ళు



తెరిచి చూడండి 40 ఏళ్ల నుంచి ఉన్న మీరు ఎమ్మెల్యే టికెట్ ఒక బీసీగా ఎందుకు ఆశించరు. ఆదోని లో బీసీ ఎమ్మెల్యే ఎందుకు చూడకూడదు మీ నాయకుడు త్యాగం చేసి ఒక బిసి అయిన మీకు ఎందుకు ఇవ్వరు. ఇక్కడ బీసీల మధ్య మనకు మనకు కులాల చిచ్చు పెట్టి వాళ్ళు కోట్లు కొల్లగొడుతున్నారు మా నాయకుడు అమ్మకు అబ్బ కు పుట్టినాడు కాబట్టి మీ పార్టీ అధినేత సీఎం జగన్మోహన్ రెడ్డి గారి ఆదారాలతో సహా పులివెందులలో కేసు పెట్టి ప్రెస్ మీట్ పెట్టడం కూడా జరిగింది. మీ నాయకునికి 2004లో ఉన్న సంపద ఎంత, ఇప్పుడు ఉన్న సంపాదన 500 కోట్లు లేవని నిరూపించగలవా అని అన్నారు. డ్రైనేజీ సమస్య, రోడ్ల సమస్యలతోపాటు 56 కార్పొరేషన్ లు పెట్టీ680 డైరెక్టర్ పోస్టులు,చైర్మన్ పోస్టులు దేనికి పనికిరాకుండా గొర్రెల్లాగా కార్లకు బోర్లు పెట్టుకొని తిరుగుతున్నారు. ఆదోని టౌన్ లో 60%40 జరుగుతుందని ఇప్పటికైనా ఆదోని నియోజకవర్గంలో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీమైనారిటీ సోదరులారా భారత చైతన్య యోజన పార్టీ అభ్యర్థికి మద్దతు పలకాలని వారు కోరారు.

# కాల్వబుగ్గలో లక్ష దీపోత్సవం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** కార్తీకమాసాన్ని పురస్కరించుకొని కాల్వబుగ్గలో లక్ష దిపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహ



కాల్వబుగ్గ శ్రీరామలింగేశ్వస్వామి ఆలయం

ణాధికారి డీఆర్‌కేవి.ప్రసాద్, ఆలయ చైర్మన్ గుర్రాల చెన్నారెడ్డి తెలి



లక్ష దీపోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లు

పారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని ఉమా మహేశ్వ రమ్మ ఆధ్వర్యంలో 8న ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారికి ఉదయం వివిధ రకాల పూజలు, రుద్రా భిషేకం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 7గంటల నుంచి లక్ష దీపాలను వెలిగించే కార్యక్రమం ఉంటుంద న్నారు. ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

## 21వ వార్డులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

### మాజీ ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని ఆ పార్టీ పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు బుధవారం పాణ్యం నియోజవర్గం కల్లూరు అర్బన్ 21 వ వార్డు మాధవి నగర్, రవీంద్ర స్కూల్ లైన్లలో బాబు షష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ప్రజావేదిక నిర్వహించి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు . అనంతరం ఇంటింటికి తిరుగుతూ కరపత్రం పంపిణీ చేశారు. వార్డ్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి,పల్లే రఘునాథ్ రెడ్డి, దివాకర్ రెడ్డి, సుధాకర్, లక్ష్మన్, సుదర్శన్ రెడ్డి, మదు నాయక్, కరిమద్దేల శివారెడ్డి, భరత్ నాయక్, వినోద్ రెడ్డి,రాజ,శీను,అమర్,సుజిత్ అర్బన్ నాయకులు లక్ష్మీపురం రాధ కృష్ణ రెడ్డి, దొడ్డిపాడు భాష, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

6కెఎన్ఎల్23: పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌డీపీవో విజయశేఖర్

## పెద్ద హొతూరులో అక్రమ లే అవుట్‌లను

# తొలగించిన కుడా అధికారులు

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు మండల పరిధిలోని పెద్ద హొతూరు,ఆలూరు, మనేకుర్తి గ్రామాలలో అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వేసిన అక్రమ లే అవుట్ లను కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,ఈఓఆర్డి ప్రకాష్ నాయుడు,పంచాయతీ కార్యదర్శి రమేష్ అద్వర్యంలో ప్లాట్ లలో వేసిన నంబర్ రాళ్లను జేసిబి సహాయంతో తొలగించారు.అలాగే అక్రమంగా లే అవుట్ వేసిన వ్యాపారులకు నోటీసులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.అక్రమ లే అవుట్లలో స్థలాలు కొనడం,అమ్మడం చట్టరీత్యా నేరమని అందుకు పాల్పడినవారు శిక్షార్హులని కుడా వైస్ ఛైర్మెన్ ప్రతాప్ రెడ్డి తెలిపారు.ఆలూరు మండలంలో అరికెర,మనేకుర్తి, హులేబీడు,హత్తి బెలగల్, ఆలూరు,మొలగవల్లి గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ప్రజలను మోసం చేసి అక్రమంగా లే అవుట్ లు వేశారని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా హాలహర్వి మండలం బాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం సభ్యులు పార్థన్న మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను స్మరిస్తూ మనం కూడా అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని, భారతదేశ రూపురేఖల్ని మార్చిన మహనీయుడు, దార్శనికుడు, అంబేద్కర్ అని వారి ఆశలకు అనుగుణంగా నేడు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ప్రకారం దేశంలో పరిపాలన జరిగేలా రూపకల్పన చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, మారేష్, ప్రకాశ్, వీరేష్, మోసి ,నాగేష్ ఏసుదాసు, రామస్వామి బసవరాజు ,సుభాష్, సురేష్ ,సామెల్ ,తలారి బసవ తదితరులు పాల్గొన్నారు.

# ఉలిందకొండ పోలీసుస్టేషన్ తనిఖీ

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండల పరిధిలోని ఉలిందకొండ పోలీసుస్టేషన్‌ను బుధవారం కర్నూలు ఎస్‌డీపీవో విజయశేఖర్ పరిశీలించారు. పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ గది, రిసెప్షన్ రూం, రైటర్ రూమ్, కంప్యూటర్ ఆపరేటర్ రూమ్, లాకప్ గదులు, బాత్‌రూమ్‌లు, స్టేషర్ పరిపరాలను తనిఖీ చేశారు. పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఆరోగ్య పరిస్థితి, కుటుంబ సమస్యలపై ఆరా తీశారు. పోలీసుస్టేషన్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ భావన, కర్నూలు రూరల్ సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉలిందకొండ ఎస్ఐ నల్లప్ప, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయండి : టిడిపి



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని నియోజకవర్గ టిడిపి యువ నాయకులు మన్నే గౌతమ్ రెడ్డి, మండల కన్వీనర్ ఉన్నాం ఎల్లా నాగయ్య అన్నారు.బుధవారంనగర పంచాయతీ 10 వార్డులో బాబు షఉరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా శూన్యంగా మారిందని అన్నారు. పల్లె ప్రాంతం నుంచి పట్టణాల వరకు అభివృద్ధి బాటలో నడవాలన్నా బావి తరాల భవిష్యత్తు బాగుపడాలన్న చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని అన్నారు. సైకో వైసీపీ ప్రభుత్వం పై పోరాటం చేస్తూ టిడిపి విజయానికి కృషి చేస్తూ సీఎం గా చంద్రబాబును, ఎమ్మెల్యేగా ధర్మవరం మన్నె సుబ్బారెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా 275,276 బూతులలో కౌన్సిలర్ రామ్ గోపాల్,రూబెన్,మేకల నాగరాజులు పాల్గొని టిడిపి సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు మన్నె సుబ్బారెడ్డిని గెలుపించుకోవలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె పెద్ద నాగిరెడ్డి, ఉన్నం చంద్రశేఖర్, తిరుమలేశ్ చౌదరి, కౌన్సిలర్ రామాంజనేయులు, వంశీకృష్ణ, టైలర్ రాముడు, కనప కుంట మధుసూదన్ రెడ్డి వినయ్ చౌదరి, సిమెంట్ నగర్ రాముడు, వాసు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలల్లో వందరోజుల ప్రణాళిక అమలు చేయాలి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** కస్తూరిబా పాఠశాలలో తల్లిదండ్రులు లేని పిల్లలు,బడి బయట ఉన్నటువంటి పిల్లలు అలాగే ఎస్సీ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ కి చెందినటువంటి పేద పిల్లలు చదువుతున్నారని వారి యొక్క అభ్యున్నతికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆడిషనల్ ప్రాజెక్టుఅధికారి వేణుగోపాల్ తెలిపారు.బుధవారం ఆలూరు,హాలహర్వి మండలాలలో వారు కస్తూరిబా పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులు 100 రోజుల ప్రణాళికను స్టడీ మెటీరియల్ కింద అందజేయడం జరిగింది,వంద రోజుల ప్రణాళికను విద్యార్థినులకు తెలియపరచి స్టడీ మెటీరియల్ లో ఉన్నటువంటి అంశాలను విద్యార్థులకు రాబోయేటువంటి పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధం చేసి 100% ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఆలూరు కస్తూరిబా బాలికల పాఠశాలలో సిబ్బంది సమయానికి హాజరు



కస్తూరిబా పాఠశాలను తనిఖీ చేసిన జిల్లాధికారులు

కాకపోవడం,సెలవు రిజిస్టర్లు సరిగ్గా మెయింటైన్ చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల అనే యాప్ ను స్విఫ్ట్ చాట్ యాప్ ను కచ్చితంగా డౌన్లోడ్ చేసుకోవాలని వైఫై కనెక్షన్ ప్రతి తరగతి గదికి అందుబాటులో ఉండేలాగా చూసుకోవాలని ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు క్లాసులు నిర్వహించాలని సూచించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థుల దగ్గర ఉన్నటువంటి ట్యాబులు చాలా వరకు పనిచేయడం లేదని సంబంధిత టెక్నీషియన్స్ తో మాట్లాడి అవన్నీ కూడా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పాఠశాలలో గుర్తించిన లోపాలపై ప్రిన్సిపాల్ ను మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు ఇచ్చినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారిని శ్రీమతి సునీత,కస్తూరిబా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం



టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని పట్టణంలోని పలు కార్యాలయాల్లో, ప్రైవేట్ కళాశాలలు, ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన ప్రజల జీవితాల్లో తెలుగులు నింపిన బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను మరువలేనివని ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాది తులసిరెడ్డి తన కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతరాజ్యాంగ నిర్మాత, ప్రపంచమేధావి, దళిత, గిరిజన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అన్నారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో ఆయన విగ్రహాన్ని పెట్టడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి ప్రధాన కూడలిలో ఎత్తైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :** నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బొమ్మలసత్రంలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతలమోహన్‌రావు, అధ్యక్షులు చింతలయ్యలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ మనదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఖచ్చితంగా ఉండాలని వీరు అభివృద్ధి చెందాలంటే వారికి రిజర్వేషన్లు ఉండాలని రాజ్యాంగ ముసాయుధలో చేర్చి వారి ఆర్థికంగా రాజకీయంగా, సామాజికంగా స్వేచ్ఛగా వాటి ఫలాలను అందుకొనేలా చేశారన్నారు. అనంతరం తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కొత్త ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరిస్తుండడంతో ఆయన వీరాభిమాని జగదీష్ చంద్రబోస్ కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. తెలంగాణాలో దొరలపాలన పోయి ప్రజల పాలన వచ్చిందన్నారు. ఏ ప్రభుత్వం అయినా రాజరిక పోకడలకు పోకుండా ప్రజాపాలన చేయాలన్నారు.

బీటీఎఫ్ ఆధ్వర్యంలో :నంద్యాల బహుజన టీచర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్‌కుమార్ తెలిపారు. ఆయన దేశానికి, జాతికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకుని మహనీయులు చూపిన అడుగు జాడల్లో నడుస్తూ ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు పాడుపడాలని పిలుపునిచ్చారు.

**ఎంవీఆర్పీస్ ఆధ్వర్యంలో :** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి



తన కార్యాలయంలో అంబేద్కర్‌కు పూలదండలు వేస్తున్న తాతిరెడ్డి

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బొమ్మలసత్రంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించినట్లు ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయపులికొండన్న తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, సత్యాలు, రవి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎస్‌డీపీఐ,ఐయుఎంఎల్ ఆధ్వర్యంలో :** ఎస్‌డీపీఐ పార్టీ, ఐయుఎంఎల్ ఆధ్వర్యంలో బొమ్మలసత్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎస్‌డీపీఐ నంద్యాల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం, కరీముల్లా, ఐయుఎంఎల్ నాయకులు మౌలానా రఫీఉద్దీన్, మౌలానా అబ్దుల్ సలాం, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అలుపెరగని శ్రమజీవి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి ఆర్ అన్నారు.

సూర్య



# ఆదోనిని జిల్లా చేయడమే మా బాధ్యత



ADONI
ఆదోని



ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి

**ఆదోని, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా వెనుకబడ్డ పశ్చిమ ప్రాంత మైన ఆదోనిని జిల్లా చేసుకోవడమే తమ ప్రధమ కర్తవ్యంగా పని చేస్తున్నామని ఆదోని వైకాపా ఎమ్మెల్యే వై. సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. నేటి దిన పత్రిక 'సూర్య'లో ఇక జిల్లాగా ఆదోని అనే కథనానికి బుధవారం ఆయన స్పందిం చారు. నియోజకవర్గ ప్రజలు తనను అర్థం చేసుకోవాలని కోరారు. ఆదోనిని జిల్లాగా చేసేందుకు తాను ఎప్పుడూ వ్యతిరేకవాదిని కాదన్న సంగతి ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఓ రాజకీయ నేతగా ఆదోని మరియు నియోజకవర్గ ప్రజలను అభివృద్ధిని చేసేందుకే పాటుపడుతానే తప్ప,అభివృద్ధి వ్యతిరేకిని మాత్రం కానే కాదని స్పష్టం చేశారు. అయితే కొందరు నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధి, ఆదోని జిల్లాకు తాను వ్యతిరేకవాదినని ప్రకటనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తనను ఆశీర్వదించి రాజకీయ బిక్ష పెట్టిన ఆదోని ప్రాంత ప్రజలకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానే తప్ప స్వప్రయోజనాల కోసం ప్రజల కు ద్రోహం చేసే వ్యక్తిని కాదని ఘాటుగా స్పందించారు. ఆదోని ని జిల్లాగా చేసేందుకు ఆ పనిని తన భుజస్కంధాలపై వేసుకుని ఇప్పటికే ఆదోని డివిజన్ పరిధిలో ఉన్న పలు సమస్యలు, నిరుద్యోగ, ఉపాధి, పరిశ్రమ, త్రాగు సాగు నీరు, రవాణా, నిరక్ష్యరాస్యతలాంటి సమస్యల ను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆదోనిని జిల్లా చేయవలసిందిగా కోరడం జరిగిందన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన సీఎం జగన్మోహ న్‌రెడ్డి ఆదోనిని జిల్లా చేసేందుకు అవసరమైన సమాచారాన్ని అధికారుల తోను, పత్తికొం డ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని శాసనసభ్యులతో ఇప్పటికే సమాచారం తీసుకున్నారని ఆయన వెల్లడిం చారు. పశ్చిమ ప్రాంత ప్రజల ప్రధాన సమస్యలైన పరిశ్రమలు, ఉపాధి, నిరుద్యోగం, త్రాగు సాగునీటి సమస్యలు వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ ప్రాజెక్టుల సమస్యలతో పాటు జిల్లా కేంద్రానికి చేరుకునేందుకు 150 కిలోమీటర్ల ప్రయాణం చేయవలసి వస్తుందని పేర్కొన్నారు. అయితే ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేస్తే ప్రజలకు పరిపాలన ప్రయాణ సౌలభ్యం తోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులతో ఆదోని ప్రాంతం మరింత అభివృద్ధియై సస్యశామలం అవుతుందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆకాంక్షించారు.

# ముందుచూపు లేని సీఎంతో నష్టపోతున్న రైతాంగం

**– టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వల్ల చాలా జిల్లాలు అతలాకుతలమయ్యాయని, రైతులు పూర్తిగా నష్టపోయారని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. ముందుచూపు లేని సీఎం కారణంగా రైతాంగం పూర్తిగా నష్టపోతున్నారన్నారు. తుఫాన్ ప్రభావం ముందుగా అంచనా వేయకపోవడం వల్లే ఇంత నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలన్నారు.

# దళితుల పాలిట కంస పాత్ర పోషిస్తున్న వైఎస్.జగన్

**– కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు**



నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** దళితుల పాలిట వైఎస్. జగన్ కంస పాత్ర పోషిస్తున్నా డని కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బీటీనాయు డు అన్నారు. బుధవారం నగ రంలో జిల్లా టీడీపీ కార్యాల యంలో డాక్టర్ బి.ఆర్.అంబే ద్కర్ 67వ వర్థంతి నిర్వహిం చారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీటీనాయుడు మాట్లాడుతూ నందమూరి తారకరామరావు పార్టీని అంబేద్కర్ ఆశయ సాధన కోసం నడిపించారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చంద్రబాబునాయుడు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పోతు రాజు రవికుమార్, రెడ్డిపోగు బజారి, నంద్యాల నాగేంద్ర, బషీర్‌అహ్మద్, మహేష్‌గౌడ్, అబ్బాస్, నాగరాజుయాదవ్, సత్రం రామక్రిష్ణుడు, హనుమంతరావుచౌదరి, ప్రసాద్, షేక్షావలి, ఉమర్‌బాష పాల్గొన్నారు.

# ఎల్లెల్సీ కాలువ పై అంగన్వాడీ పాలప్యాకెట్ల బాక్సులు..!

**అంగన్వాడీ పాలప్యాకెట్లు కుక్కల పాలు..**
**పట్టించుకోని ఐసిడిఎస్ అధికారులు**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండల కేంద్రానికి సమీపంలో ఉన్న తుంగభద్ర దిగువ కాలువ పై సుమారుగా 10 బాక్సు లు దాక అంగన్వాడీ కేంద్రాలకు సంబం ధించిన పాల ప్యాకెట్లు బాక్సలు బుధవారం దర్శనమిచ్చాయి. అయితే ఈ పాల బాక్సుల ను ఇటు పెద్దకడుబూరు అంగన్వాడీ కార్యక ర్తలు లేదా..! చిన్నకడుబూరు. మేకడోనా గ్రామాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తల ఎవరో ఒకరు కాలువ పై పారవేసినట్లు ఉం టా రేమోనని పలు అనుమానాలు రేకెత్తస్తు న్నాయి. అంతే కాకుండా వివిధ అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే ఏజెన్సీ వారేమైన పాల ప్యాకెట్లను పారవేసి ఉండవచ్చు నేమో నని పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నా యి. కాలతీతమైన పాల ప్యాకెట్లను పడేసి ఉంటారేమోనని మరికొందరు అనుమానా లు వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎల్లెల్సీ కాలు వ పై పార వేసిన పాల ప్యాకెట్లను సైతం కుక్కలు ఒక్కొక్కటి ఎత్తుకొని వెళ్లిపోతున్నా యి. ఇప్పటికైనా జిల్లా శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్). అధికారులు స్పందించి. ఎల్లెల్సీ కాలువ పై పారబోసిన పాలప్యాకెట్ల బాధ్యు లపై విచారణ జరిపి అటువంటి వారిపై కఠన చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

# 728పాఠశాలలకు రూ.16.58కోట్లు జమ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పాఠశాల మౌలిక వసతుల నిర్వహణ నిధుల కింద కర్నూలు జిల్లాలో ఉన్న 728పాఠశాలలకు రూ. 16.58కోట్లు నాడు-నేడు ఖాతాకలు జమ అయినట్లు సమగ్ర శిక్ష అదనపు కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.వేణుగోపాల్ తెలిపారు. బుధవారం ఆయన విలేఖ రులతో మాట్లాడారు. ఈ నిధులతో సీపీఎం సరఫరా చేసిన వాటికి ఎటువంటి నిర్వహణ చేయకూ డదన్నారు. ఎటువంటి నూతన పనులు, నిర్మాణాలు చేయకూడదన్నారు. వాటిని ఏదైనా నిర్వహణ చేయడానికి సంబంధిత వెండర్ చేత పాఠశాల హెచ్ఎం తన మొబైల్ లాగిన్‌లో గ్రీవెన్స్ నమోదు చేయాలన్నారు. రన్నింగ్ వాటర్‌తో టాయిలెట్లు, క్లాస్ రూమ్ రిపేర్లు, తాగునీటి సరఫరా, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లతో విద్యుద్దీకరణ, కిచెన్‌షెడ్, క్యాంపస్ మొత్తానికి పెయింటింగ్, కాంపౌండ్‌గోడలు, స్కూల్ క్యాంపస్ నిర్వహణ చేసుకోవచ్చన్నారు. ఈ నిధులను ప్రధానోపాధ్యాయులు సక్రమంగా ఖర్చు చేయాలన్నారు.

# బాల్య దశ నుంచే మంచి నడవడికను అలవర్చుకోవాలి

**శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్**



**నంద్యాల టౌన్, మేజర్ న్యూస్:** చిన్నారులు బాల్య దశ నుంచే మంచి నడవడికను అలవర్చుకోవాలని శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని సంజీవనగర్ వద్ద ఉన్న శ్రీ సంకల్ప్ విద్యాసంస్థల లో బుధవారం నాడు"బి గుడ్-దూగుడ్‌అనే కార్యక్రమమును మొదటి,రెండవ తరగతులకు చెంది న విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్ హాజరై ఆయన మాట్లాడుతూ చిన్నారులు సత్ప్రవర్తనను బాల్యం నుంచి అలవర్చుకో వాలన్నారు. బాల్యంలో పసి హృదయంలో నాటిన మంచి ప్రవర్తన అనే బీజాలు జీవితాంతం మనిషిని మంచి వాడిగానే ఉన్నత స్థానం లో నిలబెడతాయి అని తెలిపారు. మనుషులు ఖచ్చితంగా నైతిక విలువలు పాటించాలన్నారు. నేటి కాలంలో వికృతంగా మారుతున్న సమాజపరిస్థితులకు ఈ నైతిక విలువలనేవి చెంపపెట్టు లాంటివి అన్నారు. ఈ నైతిక విలువలు మనిషిలోని రాక్షసత్వాన్ని తొలగించి సజ్జనునిగా తీర్చిదిద్దుతాయన్నారు. విద్యార్థులు మంచి లక్షణాలు కలి గిన వారు అయితేనే మంచివిద్య అలవడుతుందన్నారు. చక్కని ప్రద ర్శననిచ్చినటువంటి చిన్నారులను,వారికి చక్కని శిక్షణను ఇచ్చిన ఉపాధ్యాయుని జెస్సికానుస్కూల్ ఛైర్మెన్ సుధాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయారెడ్డి,విద్యార్థులు, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను పాటిద్దాం



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బొమ్మలసత్రం లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, జిల్లా రెవెన్యూ అధి కారి పుల్లయ్య తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఇసాక్‌బాషా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించాలన్నారు. అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం వల్ల దేశంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుభిక్షంగా ఉందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడిచి దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఎన్నో అవమానాలు, ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొని పేదరికం నుంచి వచ్చిన అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఆయన ఆశయా లకు అనుగుణంగానే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ, బీసీ, ఎస్టీ మైనారిటీ లకు ప్రాతినిథ్యం వహిస్తూ అందరినీ ఆర్థికంగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పుల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి అందరమూ కృషి చేయాలన్నారు.

# పోలీసు శాఖలో హోంగార్డుల విధులు, సేవలు ప్రశంసనీయం

**– జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, హోంగార్డు కమాండెంట్ ఎం.మహేష్‌కుమార్**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పోలీసు శాఖలో హోంగార్డుల విధులు, సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్‌కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ కార్యాలయం హాల్‌లో 61వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసుల తో సమానంగా హోంగార్డులు శాంతి,భద్రతల పరిరక్షణలో విధులు, సేవలు అందిస్తుండటం అభినందనీయమన్నారు. అందరి సహాయ, సహకారాలతో ఒక టీమ్‌వర్క్‌గా పనిచేస్తేనే మంచి పేరు వస్తుందన్నారు. దేవరగట్టు బన్ని ఉత్సవం, పండుగలు, ఆదోని, కర్నూలు వినాయకచవితిలలో మంచిగా విధులు నిర్వహిం చారన్నారు. అవినీతి, అక్రమాకలు దూరంగా ఉండాలన్నారు. పారదర్శకంగా, నిజాయితీ పనిచేయాలన్నారు. క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెం చేలా విధులునిర్వర్తించాలన్నారు. అనంతరం స్పోర్ట్స్‌లో గెలుపొందిన హోంగార్డు సిబ్బందికి బహుమతులు అందజేశారు. విధుల్లో ప్రతిభ కనబరచిన 20మంది హోంగార్డులకు ప్రశంసపత్రాలు అందజేశారు. అనంతరం కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి.సర్కార్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, హోంగార్డు డీఎస్పీ కృష్ణమో హన్, ఆర్ఐలు రమణ, రవికుమార్, పోతులరాజు, శివారెడ్డి, ఆర్ఎస్ఐలు, పోలీసు, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

